# తనూ తెమ్మెర

-సుగుణ

"మాలినీ!"

"వస్తున్నా, నాన్నగారూ!"

"డాక్టర్ హరీష్ దగ్గర్నుంచి కన్ఫర్మేషన్ లెటర్ వచ్చిందమ్మా. ఎల్లుండి వుదయం బయలుదేరాలి. నెల రోజులు క్యాంప్. బట్టలు సర్దుకో. మిగతా అన్నీ అక్కడ అమరుస్తారు డాక్టర్ హరీష్. నీకు క్యాంప్ గురించి వివరాలన్నీ అర్థం అయ్యాయిగా? అక్కడ నీ ఇంటి పేరూ, తలిదండ్రుల వివరాలూ, ఏవీ మాట్లాడకూడదు. ఇన్‌స్ట్రక్షన్స్ ఫాలో అయి డాక్టర్ హరీష్ చెప్పినట్లు నడుచుకో. ఇటువంటి ప్రయోగం చేస్తున్న హరీష్‌కి నేనెంతగానో రుణపడి వున్నాను. నవ్వు తల్లిని చిన్నతనంలోనే పోగొట్టుకున్నా, ఇన్నేళ్లూ ఆ లోటు తెలియకుండా పెంచాను. నీకిప్పుడు యుక్తవయస్సు వచ్చింది. పెళ్లి చేయాలి. నువ్వేమో పెళ్లంటే భయ మంటున్నావు. ఎలాగ నీకు ఆ సంబంధమైన వివరాలు తెలియజెప్పను? పోనీ, స్నేహితుల భార్యల ద్వారా చెప్పిద్దామంటే, వాళ్ల వాళ్ల విలువలు వేరు. మన కుటుంబానికి అన్వయించలేం. ఇదొక్కటే నాకు అందుబాటులోకి వచ్చిన అవకాశం. హరీష్ నా చిన్న నాటి స్నేహితుడు. విదేశాల్లో- ఎంతో పేరు పొందిన సైకియాట్రిస్ట్. అతని మీదున్న పూర్తి నమ్మకంతో నిన్నక్కడికి పంపుతున్నాను. అంతా మంచే జరుగు తుంది. వెళ్లిరా తల్లీ. ఇదుగో లెటర్."

○ ○ ○

"మునీరా!"

"ఆయీ బాబా!"

"క్యాంప్ వెళ్లడానికి సిద్ధమేనా? ఇదుగో నా పర్మిషన్ లెటర్. హరీష్ నుంచీ కన్ఫర్మేషన్ వచ్చింది. జాగ్రత్తగా హరీష్ చెప్పినట్లు మసలుకో."

"బాబా! భాయీజాన్‌తో ఒక మాట...?"

"లేదమ్మా, ఎవరికీ తెలియనియ్యకూడదన్నాడు హరీష్. కుటుంబ సభ్యులు ఎప్పుడు ఏవిధంగా రియాక్టవుతారో చెప్పలేం. భాయీజాన్‌కి నీమీదెంత ప్రేమున్నా, పెళ్లయి పిల్లలున్నవాడు. మీ వదిన మధ్యలో వుంది. ఆడది. ఎలా ఆలోచిస్తుందో! ఇది నీకూ, హరీ ష్‌కీ మాత్రమే పరిమితం. అందుకనీ..."

"జీ, బాబా! మీరెలా చెప్తే అలాగే..."

○ ○ ○

"హృదయా!"

"మదర్!"

"డాక్టర్ హరీష్ తన ప్రయోగంలో పాల్గొనడానికి నిన్ను ఎంపిక చేసుకున్నాడు. నా పర్మిషన్‌తో పాటు నీ అంగీకారం కూడా అవసరం అన్నాడు. రోజుల పసిగుడ్డుగా కాన్వెంట్ కాంపౌండులో నిన్ను ఎవరో వదిలిన నాటినుండీ నిన్ను ఎంతో అపురూపంగా ఆ మేరీమాతే నిన్ను కన్నదన్నట్లుగా పెంచాను. అందుకే నీ పేరు 'మేరీ హృదయరాణి' అని పెట్టి అల్లారు ముద్దుగా చూసుకున్నాను. నీకు యుక్తవయస్సు వచ్చింది. ఇప్పుడు మంచి వరుడిని చూసి పెళ్లిచేయా లనుకుంటున్నాను. నా ఎరికలో వున్న హిందూ కుటుంబం నీలాంటి అమ్మాయిని వారి కోడలిగా చేసుకోవడానికి ఉబలాటపడుతున్నారు. మతం ఏదైనా ఫర్వాలేదన్నారు. నేను పెంచాను కాబట్టి నా మతానికి సంబంధించిన విలువలు నీకు నేర్పాను. ఇప్పుడు నువ్వు నూతన పరిసరాల్లోనూ, మనుషుల్లోనూ ఇమిడిపోవాలి. పరిస్థితులని అవగాహన చేసుకుని వాటిని నీకనుగుణంగా మార్చుకుని జీవితాన్ని సుఖ మయం చేసుకో. ఆ శక్తి ఎల్లవేళలా ప్రభువు నీకు ప్రసాదించుగాక. ఆమెన్!"

"ఆమెన్!"

○ ○ ○

"శ్యామ్! రెడీ అవుతున్నావా? ఫ్లయిట్ టైమవు తోంది! బ్రేక్‌ఫాస్ట్ తిను"

"అయిపోయింది మామ్! ఫ్లయిట్‌లో ఏదో తింటాలే. నాకేంటో గాభరాగా వుంది. కడుపులో తిప్పుతోంది. లేబర్ పెయిన్స్ ఇలాగే వుంటాయేమో! అసలు ఆడవాళ్లు పిల్లల్నెలా కంటారో? నువ్వు నన్నెలా కన్నావు, మామ్?"

"ఇప్పుడవన్నీ ఎందుకు? నీ భార్య కన్నప్పుడు చెప్తాలే!"

"అసలు నేను అందుకే పెళ్లి చేసుకోనన్నది. ఈ బాధలన్నీ భరించలేను. నా మానాన నన్ను జాబ్

చేసుకుంటూ హాయిగా వుండనీమంటే, పెళ్లంటావు, ప్రయోగాలంటావు. అసలీ డాక్టర్ హరీష్‌కి పనీ పాటూ లేదా, ఇటువంటి తిక్క ప్రయోగాలు చేయడం తప్ప? నేను వెళ్లను మామ్! నన్నొదిలేయ్! ప్లీజ్!"

"నీ అంగీకార పత్రం పంపేశాక ఇప్పుడేం చేయ లేం. పద పద!"

"గుడ్‌లక్ మామ్! నేను సేఫ్‌గా తిరిగి రావాలని కోరుకో!"

○ ○ ○

"బక్తియార్!"

"యస్, అమ్మీ! వస్తున్నా. నేను రెడీ. ఆరిఫ్‌ని కారు తీయమని చెప్పు. లెటర్స్ ఫైల్‌లో పెట్టావా? ఫార్మాలిటీస్ సరిగా లేకపోతే డాక్టర్ హరీష్ రానియ్యడు. ఆయన ఎక్స్‌పెరిమెంట్‌లో పాల్గొనడం నా అదృష్టం. అమ్మీ! ఈ విషయం మనిద్దరి మధ్యే వుండాలి. అబ్బాకి ఏమాత్రం తెలియనివ్వకు. ఆయన దుబాయ్‌లో ఇంకో భార్యతో బాగానే వున్నాడు. నువ్వేమో ఆయన ఎప్పుడక్కడికి తీసికెళ్తాడా అని ఎదురు చూస్తూ వుంటావు. ముస్లిమ్ లాని నేను మార్చలేను అమ్మీ. కానీ నేనుమటుకు ఒకే భార్యని పెళ్లి చేసుకుంటాను. ఆమెనే బాగా చూసుకుంటాను. అందుకే డాక్టర్ హరీష్ క్యాంప్‌కి వెళ్తున్నాను. ఆయన నా విలువలికి పటిష్ఠమైన రూపం ఇస్తారని నా నమ్మకం. జా రహా హూఁ! సీ యూ ఆన్ రిటర్న్."

○ ○ ○

"పీటర్!"

"కమింగ్, కమింగ్! డాడ్!"

"త్వరగా రా! నిన్ను ఎయిర్‌పోర్ట్‌లో దింపేసి నేనలా ఆఫీసుకి వెళ్లిపోతాను. క్యాంప్‌కి వెళ్తున్నట్లు ఎవరికీ చెప్పలేదుగా? నీ వేలాది గర్ల్‌ఫ్రెండ్స్‌కి తెలిసిందంటే వాళ్ల ముద్దుల్తో నిన్నూ, కన్నీళ్లతో ఎయిర్‌పోర్ట్‌నీ ముంచేస్తారు. అసలే మన విశాఖ ఎయిర్‌పోర్ట్ యేడాదిలో సగం రోజులు నీళ్లల్లోనే వుంటుంది. కమ్, కమ్!"

○ ○ ○

"వెల్‌కమ్!"

"ఈ ప్రయోగాన్ని వూహించిన డాక్టర్ హరీష్‌ని నేనే. ఒట్టి వూహగానే మిగిలిపోకుండా, రూపం ఇచ్చాక, దానిని ఆచరణలో పెట్టడానికి యువత కోసం నేను వెదికినప్పుడు, మీ మీ తల్లిదండ్రులు అనుమతి నిచ్చి, మిమ్మల్నిక్కడికి పంపినందుకు వారికి కృతజ్ఞ

## అదెప్పుడూ కొత్తది

నవ వత్సరంలో / నవ వధువులా వచ్చే
తొలి తెలుగు పండుగ ఉగాది
పుట్టింటి నుండి / మెట్టినింటి కొచ్చిన
అచ్చమైన ఆడది ఉగాది
నిన్నటి వరకు ఆడది
నేడేమో ఈడది / పులుపు తెస్తుంది
తెలుగు లాంటి తీపి తెస్తుంది
చేదు తెస్తుంది
పొగరు లాంటి వగరు తెస్తుంది
అన్నీ కలగలిస్తేనే జీవితమని చెబుతుంది
కోయిలమ్మ గుండెల్లో గుబులు పుట్టిస్తుంది
దాని గొంతు హార్మనియంలో
కొత్త రాగాలు కట్టిస్తుంది
కాల పురుషుడి దాడికి వివస్త్రలైన
భూరుహ జవరాళ్ళు
బోసిపోయి భోరున విలపించితే
చైత్రంలో ఉవ్వున
చిగురాకుల చీరలు పంపే
ఉష్ణిక ఉగాది / ప్రతి తీరు తలిరుబోణికీ
పచ్చచీర తెచ్చే వస్త్రదాత ఉగాది
ప్రకృతి నిండా
పచ్చదనం పరవళ్ళు తొక్కిస్తుంది
మోడువారిన వృక్షజనుల్ని చూసి
పరిహసించే వాళ్ళ నోళ్ళు మూయిస్తుంది
రోజూ పండుగ చేసుకునే గొప్పోళ్ళకి
కాకపోవచ్చునేమో గాని ఉగాది- పండుగ
పేదోళ్ళ గుండెల్లో తగుమాత్రమైనా
సుఖ శాంతులు నింపే ఉగాది
నిజంగా నిండు పండుగ / తలిరాకు వేదికలపై
పచ్చదనపు నృత్యాంగనలు నర్తిస్తుంటే
చిగురాకు సంభావనలు అందుకుంటూ
నట్టువాంగం సలిపై కోయిలమ్మ రసనంపై
రాగాలు గుమ్మరించే వాగ్దేవి ఉగాది
కవి కోయిలలు వున్నంత కాలమూ
ఊరేగి వస్తుంది ఉగాది
ఉవిద పెదవి లాంటిది ఉగాది
అదెప్పుడూ కొత్తది

-మాధవీ సనారా

తలు. వారితోపాటు ఈ ప్రయోగంలో పాల్గొంటున్న మీ ఆరుగురు సభ్యులకీ కూడా నా అభినందనలు."

"మన జీవితంలో వైవాహిక బంధం అతి ముఖ్యమైనది. పరంపరకు నాంది. మన గుణగణాలూ, వివాహంపై అవగాహనా, వ్యవస్థకి బానిస కాని మనస్థైర్యం, వీటన్నిటి ఆధారంగా మలచిన ప్రక్రియే హరీష్ ఎక్స్‌పెరిమెంట్. ఆధునిక ప్రపంచంలో సెక్స్‌కున్న ప్రాధాన్యత ఇక దేనికీ లేదు."

"యుక్త వయసులో అడుగుపెట్టినప్పటి నుండీ, వయసు పైబడేదాకా, ఆ తర్వాత కూడా, సెక్స్ ఆలో చనలే మనిషి మనసులో పరిభ్రమిస్తూ వుంటాయంటే అతిశయోక్తి కాదు. పుస్తకాలు చదివీ, సినిమా చూసీ, ఎన్నో అభిప్రాయాలు ఏర్పరుచుకుంటాం. ఆ ఆలోచనలని అలా గాలికి వదిలేస్తే, విచ్చలవిడిగా, ఎటుపడితే అటుపోయి, ఏ భావనకీ నిర్దిష్టమైన రూపం కలుగదు. అలా కాకుండా, అవే 'సెక్స్' ఆలోచనలని ఒక క్రమంలో పెట్టి, ఎప్పుడు ఏ భావన కలుగుతుందో గమనిస్తూ, దానిని క్రియగా మార్చాలా, వద్దా అని మనమే నిర్దేశించగలిగితే జీవనయానం సాఫీగా సాగుతుంది. సెక్స్‌పైనా మనం కిందా వుండకూడదు. మనం ఎప్పుడూ పైనే వుండాలి! చూశారా! మీ నవ్వులతో మీరు సెక్స్‌పొజిషన్ గురించి ఆలోచిస్తున్నారని నాకు చెప్పేసారు."

"మీరు ఈ క్యాంప్‌లో పద్దెనిమిది రోజులుంటారు. మొదటి పదిరోజులూ ఒకరితో ఒకరు పరిచయం ఏర్పరుచుకుంటారు గ్రూప్‌గా. అందరూ అందరికీ తెలియాలి. ఓన్లీ ఫస్ట్ నేమ్స్. ఈ పదిరోజుల్లో, మామూలుగా ఫ్రెండ్స్ చర్చించుకునే టాపిక్స్, సినిమాలూ, పుస్తకాలూ, టీవీ, మ్యూజిక్ ఇలాటివి మాట్లాడుకోవాలి. ఈపాటికి ఒక 'కంఫర్ట్ జోన్' ఏర్పడి, నెక్స్ట్ అయిదు రోజుల్లో 'సెక్స్' అంటే మీకున్న అభిప్రాయాలూ, భయాలూ వగైరా చర్చించుకోవాలి. పదిహేను రోజులు పూర్తయ్యాక ఆ మర్నాడు మీ స్పెషల్ స్టేటస్ ఇన్ ది ఎక్స్‌పెరిమెంట్, ఏమిటో చెప్తాను. మీరంతా మీకు ఎలాట్ చేసిన గదుల్లోకి వెళ్లి సెటిలవండి. రేపు అంతా కలిసే మొదటిరోజు."

○ ○ ○

"పదిహేను రోజులూ సరదాగా గడిపినట్లు కనిపిస్తున్నారు? కొత్తదనానికీ, కొత్త పరిచయాలకీ ఒక ప్రత్యేకత వుంటుంది. జంకు పోయాక పెంకు పగిలి, వీకమ్ అవుట్ ఆఫ్ అవర్ షెల్స్, సరే. ఎక్స్‌పెరిమెంట్‌లోని ముఖ్యాంశం గురించి ఇప్పుడు చెప్తాను. ఈ ప్రయోగం నా వ్యక్తిగత సంఘటనపై ఆధారపడి వుంది.

"నా భార్య నిరుపమకి మా పెళ్లయేసరికి పద్దెనిమిది సంవత్సరాలు. నాకు ఇరవై ఒకటీ. ఇద్దరం ఇంకా చదువుల్లోనే వున్నాం. పెద్దవాళ్లు నిర్ణయం తీసుకుని, పెళ్లితంతు జరిపించేశారు. శోభనం రాత్రి మేమిద్దరమూ ఒకరితో ఒకరు మాట్లాడుకుని, ఒక పర్సనల్ నిర్ణయానికొచ్చాం."

"చదువులు పూర్తయి, బుద్ధీ, శరీరం రెండూ పరిపక్వ దశకొస్తేనే కానీ సెక్స్ జోలికి పోకూడదనేదే మా నిర్ణయం. ఆ పరిపక్వత రావడానికి మేం సమయమిచ్చుకున్నా, పరిసరాలు సహకరించేవి కాదు. చుట్టూ సుగంధ ద్రవ్యాలు, మెత్తని పూలు, రుచికరమైన పానీయాలు, ఇలా ఎన్నో వుండి, మా సహనాన్ని పరీక్షించేవి. సహజంగా తలెత్తే కోర్కెని అదుపులో పెట్టుకోడానికి వివిధ పద్ధతులను అనుసరించేవాళ్లం. అందులో

## మహేశ్వరం నానీలు

అన్నదాతా! / వస్త్రధారణ మార్చావేంటి?
మరిచావా? / మన సాంప్రదాయాన్ని...

ఓటును
నోటుతో కొంటే
అధికారమంతా
అంధకారమే మరి

అతను
చాలా మంచివాడు
అన్నీ అమ్ముకున్నా
మానవత్వాన్ని అమ్ముకోలేదు

అన్నయ్య, మామయ్య
కనుమరుగయ్యారు
కనబడ్డారా
ఎక్కడైనా?

గిట్టుబాటు ధరలోనూ
మోసమేనా?
ప్రాంతీయ తత్వం
అధికారమేనా?

తెలుగు తోటలో / వెలుగు కాయలు
రాలిపోతున్నాయి / పిందె దశలోనే.

—బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి

ఒకటి మంచి ఫలితాలిచ్చేది."

"రోజుకొకటి చొప్పున ఒక సుగంధ పరిమళాన్ని నిరుపమ తన మెడ ఒంపులో రాసుకుని, దూరం నుంచే ఆఘ్రాణించమనేది. అదే పరిమళమో చెప్ప మనేది. అన్నీ చెప్పగలిగాను. కానీ ఆఖరి రోజు రాసు కున్నదేదో చెప్పలేకపోయాను. ఇంకా ఇంకా దగ్గరకి చేరి, దాదాపూ నాసికని మెడ వంపుకి ఆన్చి పీల్చి చూశాను. అంతుపట్టలేదు. కానీ ఆ సుగంధం నాలో ఒక మత్తుని రేపి, కోరిక జనించింది. నా మనసు అదుపు తప్పింది. ఈ సామీప్యం వల్ల నిరుపమా నిగ్రహించుకోలేక నాకు దగ్గరగా జరిగి తొడ మీద చేయి వేసింది. ఆ స్పర్శ సుఖం ఏమని చెప్పను? ఇద్ద రం పరాకాష్ఠ నందుకున్న మా శృంగార చైతన్యాన్ని అనుభూతి చెంది, క్షణంపాటు కళ్లు మూసుకుని వుండి పోయాం. ఇంతలో ఎవరో మేల్కొలిపినట్లు, మొదటి స్థితికి వెళ్లిపోయి, మళ్లీ కబుర్లు చెప్పుకుంటూ కూర్చు న్నాం. మేం కలిసుండే రోజులు, ఆనాటితో ఆఖరు. విడిపోయాం. అయిదేళ్ల తర్వాతే అంతా జరిగింది."

"సరే! ఇప్పుడు మన లోకానికి వద్దాం. మీ ముందు మూడు సుగంధ ద్రవ్యాలూ, మూడు పూవులూ వుంచు తున్నాను. యువకులు పరిమళాలని విడివిడిగా ఆఘ్రాణించి ఆ సుగంధాన్ని గుర్తుపెట్టుకోవాలి. అలాగే అమ్మాయిలు ఒకో పూవునీ మునివేళ్లతో స్పృశించి, ఆ మెత్తదనం, కరకుదనం, ఆ పూవు టెక్స్చర్‌ని మనసు లోకి ఎక్కించుకోవాలి."

"మొదటి రెండు రోజులూ రాత్రిపూట, మీరంతా చీకట్లో ఒక ఆట ఆడుకోవాలి. అబ్బాయిలు, అమ్మాయి లకి సమీపంగా వెళ్లి, మెడ ఒంపులో వాళ్లు రాసుకున్న పరిమళమేదో కనిపెట్టాలి. అమ్మాయిలూ అలాగే అబ్బాయిల తొడమీద వేళ్లు మోపి ఏ పువ్వు గుర్తొస్తుందో తెలుసుకోవాలి. వారి స్పర్శకి అనువుగా వుండడానికి అబ్బాయిలు షార్ట్స్ కానీ, లుంగీలు పైకి కట్టుకుని కానీ ధరించాలి."

"చీకటి మూలాన ఎవరెవరో మీరు ముఖం చూసి గుర్తుపట్టరు. మూడు రాత్రి వెన్నెలలో అబ్బాయిలూ, అమ్మాయిలూ తమకిష్టమైన పరిమళం ఎవరిదో, స్పర్శ ఏ పూవును గుర్తుకి తెచ్చిందో తెలుసుకుంటారు. ఒకరి పట్ల ఒకరు ఆకర్షితులవుతారు. మీకు నచ్చిన పరిమళం లిపిగా మారి శృంగార చేతన కలిగిస్తుంది. అదేవిధంగా స్పర్శ కూడా మనసుని స్పృశించి, శృంగార ముద్ర వేస్తుంది. వాటిని మనం చీకట్లో, వెన్నెట్లో అర్థం చేసు కుంటాం. శృంగార యాత్రకి పునాది వేసుకుంటాం. కానీ త్వరపడి వురుకులూ, పరుగులతో గమ్యం చేరడానికి ప్రయత్నించం. మెల్లమెల్లగా మనలో కలిగిన అనుభూతుల్నీ, చైతన్యాన్నీ ఆస్వాదిస్తూ, వివాహంతో వచ్చే సాంఘికపరమైన అంగీకారంతో, ఆ యాత్రలోని ప్రతీ క్షణానికీ విలువనిస్తాం. ప్రత్యేకతని సమకూర్చు కుంటాం. అటువంటి మధురానుభూతిని ఇతరులతో పంచుకోవడానికి మన మనసు అంగీకరించదు. ఆ విధంగా వివాహ జీవితానికి పవిత్రత ఏర్పడుతుంది. శృంగానికి ఒక లిపి ఏర్పడుతుంది."

○ ○ ○

"మాలినీ! నీ గంధపు సువాసన మనకి డజను మంది పిల్లలు పుట్టినా పోదేమో!"

"శ్యామ్! నీ తొడ మల్లెపూవులా వుంది. ఇంకోసారి ముట్టుకోనా?"

○ ○ ○

## పల్లె నానీలు

పల్లెలో వినరాని
కవ్వం సవ్వడి
ఇప్పుడు పొద్దున్నే
పాలకేంద్రం సందడి

రోకళ్ల దంపుడులయ
చేద గిలకల శృతి
నాటి పల్లె / భూపాల రాగం

తోలుబొమ్మలు
యక్షగానాలు పూజ్యం
పల్లెలో సైతం
బుల్లిపెట్టెదే రాజ్యం

కోతికొమ్మచ్చి ఉప్పుబేర
పాతబూజు
ఇప్పుడంతటా
క్రికెట్టుపైనే మోజు

బాటసారి
దాహశాంతికి
చల్ల యివ్వడం
నాటి పల్లె సంస్కృతి

-పొనుగోటి నరసింహారావు

## చిట్టి మిరియాలు

అయ్యారే, వృద్ధ అనాథ శరణాలయానికి
డాలర్లలో విరాళమిచ్చిన ఆ 'దాత'
యన్నారై, పేరెంట్స్‌ని ఇక్కడే
వదిలి వెళ్ళిన 'మాంధాత'
    సొమ్మొకడిది, సోకొకడిదట!
    ఈ దేశపు రామెటీరియల్ విద్యార్థి,
    యూయస్‌లో 'సేలబుల్' ప్రోడక్ట్!
విలువల్ని అరువిచ్చి ఇంపోర్టెడ్
వలువల్ని కొనుక్కుంటున్నాము,
డాలర్లు బిచ్చమడిగి
దేశపు పేటెంట్లు పోగొట్టుకుంటున్నాము
    నయాగరా అంటాడు వయాగ్రా అంటాడు
    దేశపు నయగారాన్ని సంస్కారాన్ని కొంటాడు
    నకలు కాదు వీలైతే అసలు
    తాజమహలు తీస్కెళతానంటాడు
నీ ఇంటి పెరటి చెట్టు
పేటెంట్ నాది / ఎందుకంటే,
నీవు వేసే ఎరువుకి అరువు నాదే
    నిశాచర జీవుల్ని మనం
    జూలో కాదు, ఇక్కడ చూస్తాం,
    ప్రపంచం నిద్దరోతే, వీళ్ళు మేల్కొంటారు
    సాఫ్ట్‌వేర్ నిద్రల్లో, హైటెక్ కలలు కంటారు
పంటలు పండట్లేదు
డాలర్లు ఎరవేస్తున్నాము
డాములు నిండట్లేదు
తలార్లు దరువేస్తున్నాము
    ఇపుడున్న 'మసాల' చాలదంట
    పిల్లలకు సెక్స్ విద్యలంట
    వెస్టరన్ కల్చర్ చోద్యమా
    ఎయిడ్స్‌కిదే మందులంట!
దేశం వెలిగిపోతోంది / ఇరవై వేలు దాటిన షేరు
మార్కెటంతా ఒక్కటే హోరు
హర్షద్ మళ్ళీ పుట్టాడని పుకారు!
    పగోడి మీదెయ్యాల్సిన బాంబు
    ఖర్మ చేతిలోనే పేలింది
    పక్కోడింట్లోకి పంపాల్సిన ఎలకలు
    పంపేటోడి వళ్ళంతా రక్కేసినవి

—టి. ఆర్. వెంకటేశ్వరరావు

"బక్తియార్! సంపెంగ గరుకుగా వుంటుంది. అది నాకు చాలా యిష్టం"

"మునీరా! నీ కస్తూరి పరిమళాన్ని నేను చిరకాలం మనసులో వుంచుకుంటాను. అమ్మీకి నువ్వొక్కదానివే కోడలివి. సరేనా!"

○ ○ ○

"పీటర్! సన్నజాజి ఎంత మెత్తగా వుంటుందో!"

"హృదయం! జవ్వాది వంటి పరిమళాన్ని నీ వద్ద పొందాక, నాకు ఇంకే శ్వాసా పీల్చాలనిపించడంలేదు, తెలుసా?"

○ ○ ○

"నా ఎక్స్‌పెరిమెంట్ అర్థం చేసుకుని మీరంతా సత్ఫలితాలు పొందినందుకు అభినందనలు. నాకానందం కలిగించిన ఇంకో విషయమేమంటే మీరు ఎంపిక చేసుకున్న జీవిత భాగస్వాములు మీ మతానికి సంబంధించినవారే. మనకి ఎంత ఆధునిక భావాలున్నా, వివాహం దగ్గరకొచ్చేసరికి మతాలు వేరయితే, కొంతలో కొంత విభేదం ఏర్పడుతుంది. ఒకోసారి ఘర్షణ జరుగుతుంది."

"అటువంటి పరిస్థితి రాకుండా మీరు సహజంగా మీ రెలిజయన్‌కి అనుగుణంగా ప్రవర్తించారు. ఈ అపరిపక్వ దశలో పెళ్లి, సెక్స్, ఇవే కొంత ఖంగారు పుట్టిస్తాయి. అదనంగా మతానికి సంబంధించిన విషయాల్లోనూ సర్దుకుపోవడం కష్టం. చిన్ననాటి నుండీ మన పెంపకంలో రెలిజియస్ ద్వారా మారల్ కోడ్స్ నేర్చుకుంటాం. అవే ఆచరణలో పెట్టగలం. బక్తియార్ వాళ్ల ముస్లిమ్ లాని పక్కనపెట్టి, ఒకే భార్యని వివాహం చేసుకోవాలనుకోవడం గర్వించదగినది. హృదయం తను ఏ మతానికి చెందినదో పుట్టుకతో తెలియక పోయినా, పెరిగిన వాతావరణంలో మత మర్యాదలు అలవర్చుకుంది. శ్యామ్‌కీ, మాలినికీ వున్న భయాలు నిర్మూలమై, వైవాహిక జీవనంపై అవగాహన ఏర్పడింది."

"మీరు ఒకరికొకరు చేరువై, ఒకరినొకరు అర్థం చేసుకుని, వివాహం చేసుకోవడానికి సన్నద్ధులై వున్నారు. మీ తలిదండ్రుల సమ్మతి ప్రకారం బంధం ఏర్పరుచుకుని, ప్రయారిటీస్ ఏవో తెలుసుకుని, ఆ పైన సంసార జీవితం సాగించే నిర్ణయం తీసుకోండి. ఒక ముఖ్యమైన నిబద్ధత మీకందుబాటులో వుంచిందీ ప్రయోగం. ఆ శక్తి వినియోగించుకునే ఛాయిస్ మీదే. శృంగార నావపై మీ ప్రయాణం సుఖంగా సాగాలని

కోరుతున్నాను. ఎనీ క్వశ్చన్స్?"

"డాక్టర్ హరీష్! సుగంధ పరిమళం, స్పర్శాను భూతి, వీటిద్వారా మాకు సెక్స్ పవర్‌ని కంట్రోల్ చేసుకుంటూ, ఎంజాయ్ ఎలా చేయవచ్చో అవగాహ నకి తెచ్చారు. మేము ఆరుగురం ఆ శక్తిని పూర్తిగా వినియోగిస్తాం. కనీసం మూడేళ్లపాటు, మేం దూరంగా వుండకపోయినా, సెక్స్‌ని దూరంగా వుంచదలిచాం. వీ థేంక్ యూ ఫార్ ఛూజింగ్ అజ్."

"డాక్టర్ హరీష్! మేము ఒకరికొకరు చెప్పుకున్నట్లు మీరూ, మీ భార్యా కూడా ఆ ఆఖరి రోజు అనుభవాన్ని చర్చించుకుని వుంటారు. మీ తొడ స్పర్శని నిరుపమ గారు ఏ పూవుతో పోల్చారో చెప్పరూ?"

"నిరుపమవి అన్నీ విచిత్రమైన స్పందనలు. నా తొడని తెల్లగా, నున్నగా వుండే అరటి దూటతో పోల్చింది. ఏ పూవుతోనూ కాదు."

"మరి మెడ ఒంపులోని పరిమళం?"

"నిరుపమ ఆఖరి రోజు ఏ పరిమళమూ రాసుకో లేదు. ఆ నిజం వుత్తరంలో రాసింది. దాంతోపాటు ఒక సిల్కు రుమాలు, తన మెడ వంపులో ఏర్పడిన స్వేదబిందువులకి అద్ది, అది కూడా వుత్తరంతో పంపింది. ఆ పరిమళం రుమాలులో అలాగే వుంది ఇప్పటికీ. ఈ కొండల్లో గాలి వీచినప్పుడల్లా నా ముఖం మీది నుండి అలా అలా తాకి సాగిపోతుంది. కళ్లు మూసుకుని నిరుపమ స్పర్శని గుర్తుకి తెచ్చుకుంటాను."

"ఇంటికెళ్లి శృంగారానికి చైతన్యమిస్తారు, ఏం?"

"లేదు పీటర్. నేనీ హిమాచల్‌ప్రదేశ్‌లో పోస్టింగ్ రాగానే, నిరుపమని వచ్చేయమని కబురు పెట్టాను. అయిదేళ్లు విడిగా వున్నాక మా ప్రథమ కలయిక కోసం ఇద్దరం వువ్విళ్లూరాము. ఇదిగో ఈ పక్కనే వున్న కొండ దిగువగా వున్న లోయలోకి చూస్తూ, నిరుపమ పంపిన రుమాలు తనకిచ్చి, "ఈ రాత్రికి అంతా నీ తనూ పరిమళమే" అన్నాను. నవ్వి "ఇప్పుడు వాసన చూడు" అని మెడ వెనక్కి వంచింది. బ్యాలన్సు తప్పి లోయలో పడిపోయింది. సేవ్ చేయలేకపోయాం. ఇన్నేళ్ల తర్వాత మీకు ఇదంతా అనుభవంతో కూడిన శృంగారాను భూతిగా మలిచి చెప్పాలనిపించి, ఈ ప్రయోగం ఏర్పరిచాను. ఇటువంటి ఫలితాలు పొందినందుకు ఎంతో సంతృప్తిగా వుంది. హోప్ యూ ఆల్ ఎంజాయ్‌డ్ ద ఎక్స్‌పెరిమెంట్."

"సర్! ఆ పరిమళానికి ఏదైనా పేరు పెట్టారా?"

"ఊఁ! పెట్టాను. 'తనూ తెమ్మెర'. ■

## పేగు భాష పలికిన అమ్మ

సీ॥ పారేటి సెలయేరు పచ్చపచ్చని తోట
వెలుతురు పాటల వెలుగు నీవు
అపురూప దేవత అవనిలో అమ్మయే
భాషకు అందని భాగ్యరేఖ
తన రక్త మాంసాల తనయుల కందించి
మురిసిపోయె ముదిత మాతృమూర్తి
బిడ్డ ఆలనయందు భాగమైపోయిన
త్యాగశీలి ధరణి ధన్యురాలు...

తేగీ॥ పేగు భాష చూడతరమె మానవులకు
తల్లి కళ్ళలో పారేటి తడిని తప్ప
తల్లి చనుబాల తీపియో మహిమనో
తల్లి బిడ్డల బంధమ్మే తియ్యకూర...

సీస॥ నడకల్ని నేర్పించి నాగరికందించి
ముందుకు నడిపించె మార్గదర్శి
సంకట సమయాన చందమామను బోలి
వెలుతురు చిమ్మేటి వెండికొండ
ఆత్మీయ స్పర్శచే అందరి హృదియందు
ఉదయాలు పంచేటి ఉదయ బృంద
ఉదయించు భానుడై ఉదయించు నీవు
పుడమిని ముద్దాడి మురిసిపోవు...

తేగీ॥ మాటమాటకు మానవత మదిలో నిండి
మంచి చెడ్డల భేదమ్ము విప్పిచెప్పి
గంగనదివోలె నడిచిన గగనతల్లి
బిడ్డ శ్వాసకు తల్లియె బంధమల్లి...

తేగీ॥ పాలబువ్వను ప్రేమతో పంచిపెట్టు
అలిగి కంచము భీష్మిస్తే అమ్మ మనసు
పొంగె గంగానదిల వచ్చు పొంగు నీవు
పాపమంటను చల్లార్చే పాలవెల్లి...

తేగీ॥ అమ్మ అంటేనే సంస్కృతియంశమేను
అమ్మ భావికలల కావ్య భాగ్యోదయము
అమ్మ ఐక్య సమైక్యత అగ్ని జ్వాల
అమ్మ అనురాగ బంధమ్ము నల్లుతుంది...

తేగీ॥ తల్లి లేకుంటే జగతియె తల్లడిల్లు
అమ్మ ఋణమును తీర్చ అమ్మనైపుట్టి
అమ్మ పాదాల స్పర్శచే అవనియందు
మళ్ళీ మానవతను పెంచ మట్టియందు...

—డా॥ పెద్ది వెంకటయ్య